కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక అల శుక్రవారం ఘన స్వాగతం పలికారు. హైదరాబాద్‌లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు బేగంపేట విమానాశ్రయంకు చేరుకున్న కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఇతర ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




– ఆంధ్రప్రభ, హైదరాబాద్

ఆంధ్రప్రభ
హైదరాబాద్
శనివారం | 13 జూన్ 2026 | 20 పేజీలు

# వజ్ర బరితెగింపు

- చెరువును మింగేసి విల్లాలు, క్లబ్‌హౌస్ నిర్మాణం
- పెద్ద చెరువు బఫర్ జోన్ కబ్జా
- చెరువులోకి వచ్చే నాలాలు మాయం
- ఎమ్మార్వో కార్యాలయంలో కనిపించని ఇరిగేషన్ శాఖ లేఖ
- నోటీసులతో టౌన్ ప్లానింగ్ కాలయాపన
- కూల్చివేతల కోసం మున్సిపల్ శాఖకు లేఖ : రాజేశ్వర్‌రెడ్డి, తహశీల్దార్, దుండిగల్
- గడువు ముగిసింది.. పోలీసు రక్షణ కోరుతాం : శ్రీనివాస్, ఏసీపీ, దుండిగల్ సర్కిల్



దుండిగల్ పెద్ద చెరువు బఫర్‌లో వజ్ర నిర్మాణాలు

10లో

ప్రభుత్వ భూములు, చెరువులు, నాలాలు కనిపిస్తే చాలు.. భూభకాసురులు రెచ్చిపోతున్నారు. చట్టాలంటే లెక్కలేకుండా, అధికారులంటే భయమే లేకుండా వ్యవహరిస్తున్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా దుండిగల్ మండలం పరిధిలో వజ్ర ప్రాజెక్టు పేరిట జరిగిన ఆక్రమణలు ఇప్పుడు తీవ్ర సంచలనంగా మారాయి. కళ్ల ముందే పెద్ద చెరువు నాలాలను పూడ్చివేసి, బఫర్ జోన్‌ను ఆక్రమించి, నిబంధనలకు విరుద్ధంగా నాలుగు విల్లాలు, ఒక భారీ క్లబ్‌హౌస్‌ను నిర్మించినా వ్యవస్థలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆంధ్రప్రభ దినపత్రికలో వరుస కథనాల ద్వారా ఆయా శాఖల అధికారుల తీరును ప్రశ్నిస్తున్నప్పటికీ స్పందన కనిపించడం లేదు. నోటీసుల పేరుతో ఇప్పటికే వజ్ర నిర్మాణ సంస్థకు కావాల్సినంత సమయం ఇచ్చిన అధికారులు, చెరువును పూర్తిగా మాయం చేసే ప్రక్రియకు పరోక్షంగా సహకరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం పోలీసు రక్షణ పేరుతో మరింత కాలయాపన జరుగుతోందనే విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వజ్ర అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

– (ఆంధ్రప్రభ, సీఎంసీ బ్యూరో)

# దంచికొట్టిన వాన

## ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం

## గంటన్నరకుపైగా కుండపోత

## లోతట్టు ప్రాంతాలు జలమయం... కిలోమీటర్ల మేర నిలిచిన ట్రాఫిక్

## సీఎం విమానం బెంగళూరుకు మళ్లింపు

హైదరాబాద్, (ఆంధ్రప్రభ): హైదరాబాద్ ప్రజలకు ఎట్టకేలకు ఊరట లభించింది. గత కొన్ని రోజులుగా తీవ్రమైన ఎండలు, ఉక్కపోతతో అల్లాడిపోతున్న నగరవాసులను వరుణుడు పలకరించాడు. నగరంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం ఒక్కసారిగా వాతావరణం చల్లబడి, భారీ వర్షం గంటన్నరకు పైగా దంచికొట్టింది.

వివరాలు 2లో



## మరో రెండు రోజుల్లో..

# విద్యాసంస్థలు రీ ఓపెన్

## గ్రేటర్‌లో ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులు 1,321

## విద్యార్థుల భద్రతపై రవాణా శాఖ ఆందోళన

## సోమవారం నుంచి ప్రత్యేక తనిఖీలు

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : జేటీసీ చంద్రశేఖర్ గౌడ్

హైదరాబాద్, (ఆంధ్రప్రభ): రాష్ట్రంలో పాఠశాలలు, ఇతర విద్యాసంస్థలు సోమవారం నుంచి పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల రవాణాకు వినియోగించే బస్సుల భద్రతపై రవాణాశాఖ ప్రత్యేక దృష్టి సారించింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇంకా 1,321 విద్యాసంస్థల బస్సులు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందకపోవడం ఆందోళన కలిగిస్తోంది.



వివరాలు 2లో

ఆంధ్రప్రభ వాట్సాప్ చానల్
న్యూస్ కోసం.. స్కాన్ చేయండి
వార్తలన్నీ పూర్తిగా ఉచితం
epaper.prabhanews.com
ఆంధ్రప్రభ ANDHRA PRABHA
ఆంధ్రప్రభ WEB

## సమస్యల శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తా



శంభీపూర్ రాజును కలిసిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యర్తలు.

**కుత్బుల్లాపూర్, జూన్ 12 (ఆంధ్రప్రభ) :** ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ కార్యాలయంలో శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, తదితరులు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. బహదూర్‌పల్లి మాజీ కౌన్సిలర్ ఏల్లుగారి సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్సీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.


ఎల్లుగారి సత్యనారాయణకు పుట్టినరోజు సందర్భంగా తెలుపుతున్న శంభీపూర్ రాజు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లవేళల అందుబాటులో ఉంటా - ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



ఎమ్మెల్యేను కలిసిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు

**కుత్బుల్లాపూర్, జూన్ 12 (ఆంధ్రప్రభ) :** ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లవేళల అందుబాటులో ఉంటామని బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి .వివేకానంద్ గారిని నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమాను లు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయక ురాలు, కార్యకర్తలు శుక్రవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద మర్యాద పూర్వ కంగా కలిసి పలు ఆహ్వానాలు, వినతి పత్రాలు అందజే శారు. దీనిపై స్పందిస్తూ అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందన్నారు.

# బీఎల్‌ఏల అవగాహన సదస్సు

**పేట్‌బషీరాబాద్, జూన్ 12 (ఆంధ్రప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కొంపల్లిలో టీపీసీసీ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సమవరణ కార్యక్రమంపై శుక్రవారం బీఎల్ఏలకు అవగాహన, శిక్షణ శిబిరం ఎస్ఎన్ఆర్ గార్డెన్స్‌లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఎస్ఐఆర్ అబ్జర్వర్ ఫయీమ్, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి, హరీష్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎస్ఎస్ఏ కో- ఆర్డినేటర్ ఏపీ మిధున్‌రెడ్డి పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీని మరింత బలోపేతం చేసి ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతికార్యకర్త సమన్వయంతో బాధ్యతాయుతంగా పని చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో పాటు ప్రజలతో నిరంతరం మమేకమవుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ ప్రోటోకాల్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్. లక్ష్మి, నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ నాయకులు, బీఎల్ఏలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



శిక్షణ సదస్సులో మాట్లాడుతున్న అబ్జర్వర్ ఫయీమ్


కార్యక్రమంలో మాట్లాడుతున్న కొలన్ హన్మంత్ రెడ్డి



ప్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్య కేంద్రాల ప్రత్యేక నిర్వహణను వెంటనే రద్దు చేయాలని వాటిని అంగన్వాడీలకు అప్పజెప్పాలని కోరుతూ శుక్రవారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అల్వాల్ మండల అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు.యూనియన్ కోశాధికారి శివరాణి మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్య కేంద్రాలను ప్రత్యేకంగా నిర్వహించే పద్ధతిని ప్రభుత్వం మానుకోవాలని వాటిని అంగన్వాడీలకే అప్పజెప్పాలని డిమాండ్‌చేశారు. కేంద్ర ప్రభుత్వ నూతన విద్యా విధానంలో భాగంగా అంగన్వాడీలకేంద్రాలకు ఎసరు పెట్టే ఇట్టి కార్యక్రమా నికి పూనుకొన్నదంటూ ఆమె ఘాటుగా విమర్శించారు. ఇది ఏమాత్రం సమంజసం కాదని, ఇట్టి నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలంటూ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశా రు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రేణుక, ప్రతినిధులు శిల్ప, పుణ్యవతి, వరలక్ష్మీ, పాల్గొన్నారు.

-అల్వాల్, ఆంధ్రప్రభ



హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జీడిమెట్ల సుభాష్‌నగర్‌లో ఉండే కృపా చిల్డ్రన్ హోమ్ అనాధాశ్రమానికి కె. జీవన్ బాబు ఎడీఈ(రిటైర్డ్) విద్యుత్ శాఖ వారి సహకారంతో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ కోసం రూ. 10,000 ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలిపారు. నిర్వాహకులు పద్మ జీవన్ బాబుకి కృతజ్ఞతలు తెలియజేశారు.

(కుత్బుల్లాపూర్, ఆంధ్రప్రభ)

# పెండింగ్ పనులను సకాలంలో పూర్తి చేయాలి

**- మాజీ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డి**
**- ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డికి వినతి**



**అల్వాల్, జూన్ 12 (ఆంధ్రప్రభ):** అల్వాల్ సర్కిల్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మాజీ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. ఈ మేరకు శుక్రవారం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించినట్లు ఆమె తెలిపారు.ఈ సందర్భంగా అల్వాల్ ప్రాంతంలోని ప్రజా సమస్యలు, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై కమిషనర్‌తో చర్చించినట్లు వెల్లడించారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కోరినట్లు చెప్పారు .ప్రధానంగా కాలనీలు, బస్తీలలో రవాణా సౌకర్యం మెరుగుపడేలా సీసీ రోడ్లను మంజూరు చేయాలని కోరారు. అలాగే వివిధ ప్రాంతాల్లో పదేపదే తలెత్తుతున్న మురుగునీటి సమస్యలను శాశ్వత ప్రాతిపదికన పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.వర్షాకాలంలో రోడ్లపై నీరు నిల్వ కాకుండా ఉండేందుకు టెంపుల్ అల్వాల్‌లోని భారతీనగర్‌లో స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మించాలని కోరారు. అదేవిధంగా లోతుకుంటలో పెండింగ్‌లో ఉన్న బాక్స్ డ్రెయిన్ పనులను కూడా కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. స్థానిక ప్రజల సౌకర్యం, భద్రత దృష్ట్యా ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరినట్లు పేర్కొన్నారు.తన వినతిపై కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి సానుకూలంగా స్పందించారని, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు శాంతి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.


बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

**బ్యాంక్ ఆఫ్ బరోడా**
ROSARB, విజయవాడ

డి.నెం.54-15-5, ప్లాట్ నెం.301 & 302, 4వ అంతస్తు, ధూమ్ కాంప్లెక్స్, శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, యన్.టి.ఆర్. యూనివర్శిటీ ఎదురుగా, విజయవాడ - 520008

**స్థిరాస్తుల విక్రయము కొరకు అమ్మకం ప్రకటన**

అనుబంధం- IV-A [నిబంధన 8 (6) & 9 (1)కి చూడండి]

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం, 2002 తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) & 9(1) నిబంధనలు క్రింద చర / స్థిరాస్తులు విక్రయం కొరకు అమ్మకం ప్రకటన.

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన చర / స్థిరాస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/ఛార్జ్‌డ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా అధీకృత అధికారి (సెక్యూర్డ్ క్రెడిటార్) వారిచే స్వాధీనము చేసుకొనబడిన దిగువ పేర్కొన్న ఖాతాల యొక్క బకాయి సొమ్ము రాబట్టుకొనే నిమిత్తం సదరు స్థిరాస్తులను **"అక్కడ ఏమి ఉన్నదో అదే"** మరియు **"ఏదైతే ఉన్నదో అదే"** ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. రుణగ్రహీత(లు)/తాకట్టుదారు(లు)/హామీదారు(లు)/తనఖా పెట్టిన ఆస్తులు/ బకాయిలు/కనీస ధర/ఈ-వేలం తేదీ మరియు సమయం, EMD మరియు బిడ్ పెంపు మొత్తం వివరాలు కింద పేర్కొనబడ్డాయి

**ఋణగ్రహీత/లు,హామీదారు/లు,తనఖాదారు/లు:** మెస్సర్స్ శ్రీ కృష్ణ సీ-ఫుడ్స్, **ప్రాతినిధ్యం వహిస్తున్న భాగస్వాములు: శ్రీ వత్సవాయి సాయి వెంకట సుబ్రహ్మణ్య వర్మ మరియు శ్రీమతి కుంచె శ్రీ లక్ష్మి (రుణగ్రహీత).**
**రిజిష్టర్డ్ ఆఫీస్ అడ్రస్:** డోర్ నెం.27-4-3-జి2, తాడిమళ్లవారి వీధి, శ్రీరాంపురం, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా, ఆం.ప్ర.-534202.
**బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్:** డోర్ నెం. 24ఎ-9-5, లేబర్ ఆఫీస్ దగ్గర, అశోక్ నగర్, ఏలూరు, ఆంధ్రప్రదేశ్.
**భాగస్వాముల వివరాలు: 1. శ్రీ వత్సవాయి సాయివెంకట సుబ్రహ్మణ్యవర్మ(భాగస్వామి), తండ్రి: శ్రీ కృష్ణంరాజు వత్సవాయి,** ఇంటి నెం. 259, న్యూ సంతోష్ నగర్, వెంకటేశ్వరస్వామి దేవాలయం దగ్గర, సైదాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500059.
**2. శ్రీమతి కుంచె శ్రీ లక్ష్మి (భాగస్వామి), భర్త: శ్రీ వీర బ్రహ్మోజిరావు,** ఫ్లాట్ నెం.ఎ2, ల్యాండ్‌మార్క్ ప్రైడ్ అపార్ట్‌మెంట్, BSNL ఆఫీస్ రోడ్డు ఎదురుగా, వల్లూరివారి వీధి, విజయవాడ, ఆం.ప్ర-520013.

**ఆస్థి 1:** పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొడేరు మండలం, గొల్లలకోడేరు గ్రామ పరిధిలోని ఆర్.ఎస్. నెం.118/1లో గల, 726 చ.గజాల విస్తీర్ణం గల స్థలం (ప్లాట్ నెం. 11). ఈ ఆస్తి శ్రీ వత్సవాయి సాయి వెంకట సుబ్రహ్మణ్య వర్మ వారి పేరుపై గునిపూడి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ నెం.4531/2020 ద్వారా నమోదై ఉన్నది. **హద్దులు: తూర్పు:** ఈ ఆస్తిలో విడిచిపెట్టబడిన ఉమ్మడి మార్గం (జాయింట్ ప్యాసేజ్), **దక్షిణం:** కోమందూరి వెంకట నరసింహాచార్యులు వారి స్థలం, **పడమర:** వత్సవాయి సుబ్బరాజు కమల ఎడ్యుకేషనల్ సొసైటీకి చెందిన స్థలం, **ఉత్తరం:** కట్టా వరలక్ష్మి వారి స్థలం.

రిజర్వు ధర: రూ.57,06,000/- | ధరావతు: రూ.5,70,600/- | బిడ్ ఇంక్రిమెంట్ ధర: రూ.25,000/- | ఆస్థి ఐ.డి: BARB726KRISHNA1

**ఆస్థి 2:** పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొడేరు మండలం, గొల్లలకోడేరు గ్రామ పరిధిలోని ఆర్.ఎస్. నెం. 118/1లో గల 726 చ.గజాల విస్తీర్ణం గల స్థలం (ప్లాట్ నెం. 6). ఈ ఆస్తి శ్రీ వత్సవాయి సాయి వెంకట సుబ్రహ్మణ్య వర్మ వారి పేరుపై గునిపూడి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ నెం. 4532/2020 ద్వారా నమోదై ఉన్నది. **హద్దులు: తూర్పు:** ఈ ఆస్తిలో విడిచిపెట్టబడిన ఉమ్మడి మార్గం (జాయింట్ ప్యాసేజ్), **దక్షిణం:** వత్సవాయి శ్రీనివాసరాజు వారి స్థలం, **పడమర:** వత్సవాయి సుబ్బరాజు కమల ఎడ్యుకేషనల్ సొసైటీకి చెందిన స్థలం, **ఉత్తరం:** మొలుగు అరుణ కృష్ణ కుమార్ వారి స్థలం.

రిజర్వు ధర: రూ.57,06,000/- | ధరావతు: రూ.5,70,600/- | బిడ్ ఇంక్రిమెంట్ ధర: రూ.25,000/- | ఆస్థి ఐ.డి: BARB726KRISHNA2

**ఆస్థి 3:** పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొడేరు మండలం, గొల్లలకోడేరు గ్రామ పరిధిలోని ఆర్.ఎస్. నెం. 118/1లో గల 726 చ.గజాల విస్తీర్ణం గల స్థలం (ప్లాట్ నెం.10). ఈ ఆస్తి శ్రీ వత్సవాయి సాయి వెంకట సుబ్రహ్మణ్య వర్మ వారి పేరుపై గునిపూడి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ నెం. 1191/2022 ద్వారా నమోదై ఉన్నది. **హద్దులు: తూర్పు:** ఈ ఆస్తిలో విడిచిపెట్టబడిన ఉమ్మడి మార్గం (జాయింట్ ప్యాసేజ్), **దక్షిణం:** క్లైయిమెంట్‌కు చెందిన స్థలం, **పడమర:** వత్సవాయి సుబ్బరాజు కమల ఎడ్యుకేషనల్ సొసైటీకి చెందిన స్థలం, **ఉత్తరం:** వత్సవాయి సూర్య తేజ వర్మ వారి స్థలం.

రిజర్వు ధర: రూ.57,06,000/- | ధరావతు: రూ.5,70,600/- | బిడ్ ఇంక్రిమెంట్ ధర: రూ.25,000/- | ఆస్థి ఐ.డి: BARB726KRISHNA3

**ఆస్థి 4:** పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొడేరు మండలం, గొల్లలకోడేరు గ్రామ పరిధిలోని ఆర్.ఎస్. నెం. 118/1లో గల 726 చ.గజాల విస్తీర్ణం గల స్థలం (ప్లాట్ నెం. 5). ఈ ఆస్తి శ్రీ వత్సవాయి సాయి వెంకట సుబ్రహ్మణ్య వర్మ వారి పేరుపై గునిపూడి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ నెం. 2896/2021 ద్వారా నమోదై ఉన్నది. **హద్దులు: తూర్పు:** ఈ ఆస్తిలో విడిచిపెట్టబడిన ఉమ్మడి మార్గం (జాయింట్ ప్యాసేజ్), **దక్షిణం:** క్లైయిమెంట్‌కు చెందిన స్థలం, **పడమర:** వత్సవాయి సుబ్బరాజు కమల ఎడ్యుకేషనల్ సొసైటీకి చెందిన స్థలం, **ఉత్తరం:** మొహమ్మద్ హబీబున్నిషా వారి స్థలం.

రిజర్వు ధర: రూ.57,06,000/- | ధరావతు: రూ.5,70,600/- | బిడ్ ఇంక్రిమెంట్ ధర: రూ.25,000/- | ఆస్థి ఐ.డి: BARB726KRISHNA4

**ఆస్థి 5:** పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మండలం, భీమవరం గ్రామ పరిధిలోని ఆర్.ఎస్. నెం. 475లో, సమీప డోర్ నెం. 19-16-132 వద్ద గల 280.5 చ.గజాల విస్తీర్ణం గల స్థలం. ఈ ఆస్తి శ్రీమతి కుంచె శ్రీ లక్ష్మి వారి పేరుపై భీమవరం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ నెం. 2005/1997 ద్వారా నమోదై ఉన్నది. **హద్దులు: తూర్పు:** క్లైయిమెంట్‌కు చెందిన స్థలం, **దక్షిణం:** సిరసపల్లి చిన్న అప్పారావు మరియు ఇతరుల భూమి, **పడమర:** మానేపల్లి సుధ వారి స్థలం, **ఉత్తరం:** దారి

రిజర్వు ధర: రూ.79,94,000/- | ధరావతు: రూ.7,99,400/- | బిడ్ ఇంక్రిమెంట్ ధర: రూ.25,000/- | ఆస్థి ఐ.డి: BARB0KRISHSEABHIMA

**ఆస్థి 6:** పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మండలం, భీమవరం గ్రామ పరిధిలోని ఆర్.ఎస్. నెం. 475లో, సమీప డోర్ నెం. 19-16-132 వద్ద గల 285 చ.గజాల విస్తీర్ణం గల స్థలం. ఈ ఆస్తి శ్రీమతి కుంచె శ్రీ లక్ష్మి వారి పేరుపై భీమవరం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ నెం. 2006/1997 ద్వారా నమోదై ఉన్నది. **హద్దులు: తూర్పు:** నిర్వాహకుడు విక్రయించిన 0.18 సెంట్ల భూమి, **దక్షిణం:** సిరసపల్లి చిన్న అప్పారావు మరియు ఇతరుల భూమి, **పడమర:** నిర్వాహకునికి చెందిన భూమి, **ఉత్తరం:** దారి.

రిజర్వు ధర: రూ.81,23,000/- | ధరావతు: రూ.8,12,300/- | బిడ్ ఇంక్రిమెంట్ ధర: రూ.25,000/- | ఆస్థి ఐ.డి: BARBKRISHSEABHIMA2

పైన పేర్కొన్న అన్ని ఆస్తుల ఎన్‌కంబరెన్స్‌లు : లేవు

**మొత్తం బకాయి: తేది.31.05.2026 నాటికి రూ.5,43,29,079.47** (ఐదు కోట్ల నలభై మూడు లక్షల ఇరవై తొమ్మిది వేల డెబ్బై తొమ్మిది రూపాయల నలభై ఏడు పైసలు మాత్రమే), మరియు 01.06.2026 నుండి దానిపై అదనపు వడ్డీ, కాస్ట్స్, చార్జీలు మరియు వసూలు అయ్యే వరకు అయ్యే ఖర్చులు

**ఈ-వేలం తేది మరియు సమయం: 07-07-2026 మ॥ గం.02-00 ల నుండి సా॥ గం.06-00 ల వరకు**
**(అమ్మకం పూర్తయ్యే వరకు ఒక్కొక్కరికి 10 నిమిషాల సమయం పొడిగింపుతో)**

పైన పేర్కొన్న అన్ని ఆస్తుల స్వాధీన స్థితి: భౌతికం

**ఆస్తుల తనిఖీ తేదీ మరియు సమయం: 04-07-2026, మధ్యాహ్నం: 12.00 గం. నుండి 02.00 గం. వరకు**

విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి **https: //www.bankofbaroda.in/e-auction & ఆన్‌లైన్ వేలం పోర్టల్ https://baanknet.com** వెబ్‌సైట్ లింక్‌ని చూడండి/ సందర్శించండి. ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారిని సంప్రదించవలసిన నెం.లు : **0866 2428152 & 9666380310**

**తేది: 09-06-2026, ప్రదేశం: విజయవాడ** — **సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా**